రేవంత్ బతుకు బస్టాండే

- ఆడబిడ్డల ఉసురు తగులుతుంది
- అధికార మదంతో మాట్లాడితే సహించేది లేదు
- బీఆర్ఎస్ నేతల ఆగ్రహం
- సిరిసిల్ల, వేములవాడల్లో సీఎం దిష్టిబొమ్మల దహనం

సిరిసిల్ల టౌన్: అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 1: తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ఉన్నత స్థానం ఉంటుందని, అటువంటి ఆడబిడ్డలను అవమానపరిచే విధంగా మాట్లాడిన రేవంత్ తప్పకుండా వారి ఉసురు తగిలి బస్టాండ్ పాలవుతాడని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. సిరిసిల్లలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య ఆధ్వర్యంలో అసెంబ్లీలో మహిళ ఎమ్మెల్యేలను అవమానపరిచే విధంగా, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేఖంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వెంటనే మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ న్యాల కొండ అరుణ విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమైనవని ఖండించారు. ఆడబిడ్డ సబితమ్మను కంటతడి పెట్టించిన రేవంత్‌కు ఆమె ఉసురు తగిలి బస్టాండ్ పాలవడం ఖాయమన్నారు. సిరిసిల్ల నేతన్నలను దృష్టిలో పెట్టుకుని వారిని అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నాడన్నారు. వస్త్ర పరిశ్రమకు ఆర్డర్లు ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహిస్తున్నాడని పేర్కొన్నారు. ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారంలోకి వస్తామని వారిని అవమానిస్తే తగిన శాస్తి జరుగుతుందన్నారు. మహిళా ఎమ్మెల్యేలు, సిరిసిల్ల నేతన్నలకు వెంటనే రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల చేతుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాఫ్‌స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణాధ్యక్షురాలు బత్తుల వనజ, బొల్లి రామ్మోహన్, మ్యాన రవి, పడిగెల రాజు, మాట్ల మధు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, సెస్ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులున్నారు.

ముస్తాబాద్, ఆగస్టు 1 : మండల కేంద్రం తోపాటు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మండల బీఆర్ఎస్ నాయకులు మహిళలు నిరసన తెలిపారు. ఇక్కడ మండలాధ్యక్షుడు సురేందర్‌రావు, నాయకులు కొమ్ము బాలయ్య, చాడ శ్రీనివాస్, ఇడుగురాల్ల సంతోష్‌గౌడ్, నర్సయ్య, బాలలక్ష్మి, సావిత్రి, శీ లం జానాబాయి, భాగ్యలక్ష్మి, నాయకులున్నారు.

వేములవాడ : నిరసన తెలుపుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, నాయకులు

మహిళా ప్రజాప్రతినిధులంటే సీఎంకు గౌరవం లేదు

వేములవాడ, ఆగస్టు 1: మహిళా ప్రజాప్రతినిధులు పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి కనీస గౌరవం లేదని వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి అన్నారు. తక్షణమే ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని లేకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని ఆమె హెచ్చరించారు. అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేల పట్ల సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరించిన తీరుకు నిరసనగా గురువారం వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మైలారం రాము ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేయగా, బీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. మహిళలపై దాడులు జరుగుతున్న, అసెంబ్లీ సాక్షిగా ప్రశ్నిస్తున్న సీఎంగా ఉన్న వ్యక్తి స్పందించాల్సిందిపోయి అవమానపరచడంతో ఆవేదనకు లోనయ్యానని రాము తెలిపారు. నిరసనలో కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేశ్, మారం కుమార్, సిరిగిరి రామచందర్, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, రామ్మోహన్‌రావు, మాజీ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్‌గౌడ్, ఈర్లపలి రాజు, చీటి సంధ్యారాణి, బైరగోని రమేశ్, మంత సందీప్, రాకేష్, ప్రేమ్‌చారి, రఫీక్, పర్వేజ్, కరుణాకర్, పరశురాములు పాల్గొన్నారు.

బోయినపల్లి, అగస్టు 1: బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి తీరును నిరసిస్తూ బోయినపల్లిలో బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు సిద్ధంగా కాగా పోలీసులు అడ్డుకున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపితే నష్టం ఏమిటనీ, ఈ ప్రభుత్వంలో స్వేచ్ఛ లేదా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొండయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, రవీందర్, రమేశ్, సంజీవ్, శంకర్ తదితరులున్నారు.

పదకొండో రోజుకు నేతన్నల దీక్షలు

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 1 (నమస్తే తెలంగాణ): వస్త్ర పరిశ్రమ సమస్యలు పరిష్కరించి, ఆత్మహత్యలు నివారించాలని నేతన్నలు చేపట్టిన రిలేదీక్షలు గురువారంతో పదకొండో రోజుకు చేరాయి. అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన దీక్షలకు యుద్ధనౌక స్వర్ణీయ గద్దర్ కూతురు వెన్నెల, స్థానిక పద్మశాలీ సంఘం నాయకులు గోలి వెంకటరమణ, మోర రవి, టీడీపీ నాయకులు తీగల శేఖర్ గౌడ్, మ్యాన వెంకటేశం, సీఐటీయూ జిల్లా నాయకులు ఎగుమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్ మాట్లాడుతూ, ఒకవైపు ఉపాధి లేక కార్మికులు రోడ్డునపడి ఇబ్బందులు ఎదుర్కొంటుంటే మరోవైపు మైక్రోఫైనాన్స్ సిబ్బంది అప్పులు కట్టాలంటూ వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. కలెక్టర్ చొరవ తీసుకుని మైక్రో ఫైనాన్స్ ఇబ్బందులు తొలగించాలని కోరారు. దీక్షలో వార్పిన్ యూనియన్ అధ్యక్షుడు సిరిమల్ల సత్యం, దోమల రమేశ్, చింతకింది సుదన్, ఆడెపు రఘు, బల్ల రామచంద్రం, ప్రవీణ్, వేముల మహేశ్, నందాల కిషన్, అడిగొప్పుల సతీశ్, శ్యాం పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT SIRCILLA
SOP 4/2024
Between:
Gundla Srinivas .....Petitioner
AND
1) Employees Provident Fund Organisation rep. by Account Officer (Pension) Regional Officer at Bhavishya Nidhi Bhavan, H.No. 2-7-271/A, Mukarampura, Karimangar Town & District
2) Gudla Ramprasad 3) Bommena Laxmi
4) Polasa Suvarna 5) Kandikatla Sathavva
6) Sabbani Laharika 7) In re
..... Respondent
To,
Whomsoever concerned
Take notice that the above named Petitioners filed the above OP to grant a succession Certificate in their favour to withdraw an amount Rs. 90,000/- (Rupees Ninety Thousand only) which is lying with the Employees Provident Fund Organisation rep. by Accounts Officer (Pension) Regional Office at Bhavishya Nidhi Bhavan H.No. 2-7-271/A, Mukarampura, Karimnagar Town & Mandal (Respondent No.1) in the name of deceased Gudla Rajavva with the further interest till to the of payment, and the above OP is posted on 20-08-2024 at 10.30 AM for your appearance.
So, those who are instructed to claim the said amount he/she/they/may appear before this Court on 20-08-2024 at 10.30 AM and file objections if any, otherwise the above Pention will be heard and determined as per law.
// BY ORDER OF THE COURT //
Sd/- Pathuri Durga Reddy, Advocate
Sircilla. Cell: 9848786556

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All
PASSPORT LOST
★Gujje Manoher S/o Satyanarayana H.No. 7-6-11, Subramanyanagar, Vemulawada, Rajanna Sircilla Dist, my passport No. G3813699 Lost by travelling from my House to Thippapur Busstand, any one found please call 98859 10428.
NTK-000
PASSPORT LOST
★Vennampally Prashanth Sharma S/o Venkat Satya Narayana (Pass port No. R2046566 H.No. 18-108/1, Shanthinagar, Narsampet, Warangal), Present H.No. 3-86/1, Korapalli, Jammikunta, Karimnagar, my Passport Lost by travelling from House to Jammikunta, If anyone found please call 85228 70346.
NTK-000
PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

తెలంగాణ ఏర్పాటులో గద్దర్ ప్రత్యేకపాత్ర

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 1: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రజా యుద్ధనౌక గద్దర్ పాత్ర ప్రత్యేకమైందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటర్‌రెడ్డి అన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని వాసవి కల్యాణ మండపంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, గద్దర్ కూతురు వెన్నెల, అరుణోదయ సాంస్కృతిక అధ్యక్షురాలు విమలక్క, ప్రొఫెసర్ కాశీం హాజరయ్యారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజా యుద్ధనౌక గద్దర్ అంటే ఉద్యమ గళం అని, పాట ఉన్నంతవరకు ఆయన ప్రజల గుండెల్లో గుర్తుంటారన్నారు. కార్యక్రమంలో రాగుల రాములు, గుంటి వేణు, కత్తెర దేవదాసు, మందాల భాస్కర్, సిరిగిరి రమేశ్, సిరిగిరి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహంలో కరెంట్ కట్

కోనరావుపేట, ఆగస్టు 1: బాలికల వసతి గృహంలో కరెంట్ లేక విద్యార్థినులు అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయంలో కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఫోన్‌లైట్లతో వెల్లదీస్తున్నారు. ఈ దుస్థితి కోనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో నెలకొనగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో చదివే విద్యార్థినులు బాలికల వసతి గృహంలో ఉంటున్నారు. ఈ వసతి గృహానికి రెండు ఫ్లోర్లు ఉండగా కింద ఫ్లోర్‌లో ఉన్న గదులకు రెండ్రోజుల నుంచి కరెంట్ సరఫరా నిలిచిపోయింది. వర్షాలకు బిల్డింగ్‌లోని కరెంట్ పైపుల్లో నీరు చేరి కరెంట్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. విద్యార్థినులు పైన ఉన్న ఫ్లోర్‌లోని గదుల్లో ఉంటున్నారు. కానీ బాత్‌రూమ్‌లు కింద ఫ్లోర్‌లో ఉన్నాయి. దీంతో రాత్రి సమయంలో విద్యార్థినులు ఫోన్ లైట్లతో బాత్ రూంలోకి భయపడుతూ వెళ్తున్నారు. ఈ విషయమై వసతి గృహం ఇన్‌చార్జి ఇందిరాను ఫోన్‌లో వివరణ కోరగా రెండు రోజుల నుంచి కరెంట్ సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. దీంతో విద్యార్థినులు పైన ఫ్లోర్‌లో ఉంటున్నారన్నారు. కరెంటు మరమ్మతులు చేయించేందుకు తగిన సామగ్రిని తీసుకువచ్చామని సమస్యను పరిష్కారిస్తున్నామని తెలిపారు.

దేవాలయ ఉద్యోగుల కౌన్సెలింగ్

వేములవాడ, ఆగస్టు 1: రాష్ట్ర దేవాదాయ శాఖ ఉద్యోగులకు బదిలీల్లో భాగంగా శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఇప్పటికే దేవాదాయ శాఖ ఉద్యోగుల నుంచి అప్షన్లను కోరిన దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు గత నెల 29 వరకే బదిలీలు చేపట్టాల్సింది. అయితే ఆగస్టు 5కు బదిలీలను వాయిదా వేసిన దేవాదాయ శాఖ కమిషనర్, బదిలీ నిబంధనలో భాగంగా కౌన్సెలింగ్ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే రాష్ట్రంలో ఆర్‌జేసీ డీసీ, ఏసీ దేవాలయాలతో కలిసి 20 ఆలయాల్లో ఆప్షన్లు పెట్టుకున్న ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించనుండగా ఉద్యోగులు హాజరుకావాలని ఇప్పటికే దేవాదాయ కార్యనిర్వహణ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో దాదాపు 200 మందికి పైగా ఉద్యోగులు శుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యాలయంలో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరుకానున్నారు.

నేడు స్వగ్రామానికి మృతదేహం

వేములవాడ రూరల్, ఆగస్టు 1: వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన పెండ్యాల చంద్రకాంత్ అనారోగ్యంతో దుబాయిలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, చంద్రకాంత్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉండగా సోమవారం చికిత్స పొందుతూ అక్కడే మృతి చెందాడు. దాదాపు 20 సంవత్సరాల పాటు కార్మికుడిగా దుబాయిలో పనిచేశాడు. గల్ఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చంద్రకాంత్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయాలని గ్రామస్తులు కోరారు. చంద్రకాంత్‌కు భార్య లావణ్య, కుమారుడు సాయితేజ, హాసిని ఉన్నారు. కాగా, దుబాయిలో సోమవారం దవాఖానలో మృతి చెందిన చంద్రకాంత్ మృతదేహం ప్రభుత్వ చొరవతో నూకలమర్రికి చేరుకోనుందని గ్రామస్తులు వెల్లడించారు.

విద్యార్థినులు ఆత్మరక్షణ విద్య నేర్చుకోవాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 1: మహిళలు, విద్యార్థినులు ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవాలని, దీంతో ఆపద సమయాల్లో తమను తాము రక్షించుకోవచ్చని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. గురువారం తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని మోడల్ స్కూల్‌లో జిల్లాలోని మహిళలకు, విద్యార్థినుల రక్షణ కోసం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ జ్వాల–2ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత రోజుల్లో మహిళలకు స్వీయ రక్షణ చాలా అవసరమన్నారు. సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణతో విద్యార్థినులు ఆపద సమయంలో ధైర్యంగా సమస్యలను ఎలా ఎదుర్కోవాలో తెలుసుకుంటారన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ మొగిలి, ఎస్ఐ సుధాకర్, ఆదర్శ పాఠశాల, ఉపాధ్యాయులు, కరాటే శిక్షకులున్నారు.

విద్యార్థిని కరాటే ప్రదర్శనను వీక్షిస్తున్న ఎస్పీ

అమ్మాయిల ఆత్మరణకు మార్షల్ ఆర్ట్స్

వేములవాడ, ఆగస్టు1: అమ్మాయిలు ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచించారు. గురువారం వేములవాడ పట్టణంలో కస్తూర్బా పాఠశాలలో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల ప్రకారం జ్వాల 2 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్వీయ రక్షణపై అవగాహన పెంచుకోవాలన్నారు. జాతీయ కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, టీం విభాగంలో మొదటి బహుమతి పొందిన కేజీబీవీ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ వీరప్రసాద్, మాస్టార్ మన్నన్, ప్రత్యేకాధికారి, విద్యార్థినులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయానికి 3.6 కేజీల వెండి బహూకరణ


పాపారావుకు హనుమాన్ చిత్ర పటాన్ని అందజేస్తున్న దడిగెల శ్రావణ్‌రావు, నేతలు

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 1: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్నబోనాలలో హనుమాన్ ఆలయానికి హైదరాబాద్‌లో ఉంటున్న కృష్ణమనేని పాపారావుప్రియాంక 3.6 కేజీల వెండిని బహూకరించారు. ఈసందర్భంగా కృష్ణమనేని పాపారావును కలిసి, హనుమాన్ చిత్రపటాన్ని అందజేసి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో దడిగెల రామారావు, దడిగెల రఘునందన్‌రావు, దడిగెల శ్రావణ్‌రావు, తుమ్మల నర్సయ్య, రాములు, శ్రీకాంత్ తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణపై సంబురాలు

ఇల్లంతకుంట: సంబురాలు జరుపుకుంటున్న మాదిగ సంఘాల నాయకులు

సిరిసిల్ల రూరల్/ ఇల్లంతకుంట/ ముస్తాబాద్, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు తీర్పుపై జిల్లాలో మాదిగ సంఘాల నాయకులు సంబురాలు జరుపుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి సంబురాలు చేసుకున్నారు. ఇక్కడ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బొల్లారం చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ పసుల కమలాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు కాసుపాక శంకర్, సడిమెల ఎల్లన్న, తదితరులుపాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

వేములవాడ, ఆగస్టు 1: న్యాయవాదులపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ వేములవాడ కోర్టు న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సదానందం, బార్ అసోసియేషన్ కార్యదర్శి రజనీకాంత్, న్యాయవాదులున్నారు.

గాంధీచౌక్, ఆగస్టు 1: సిరిసిల్లలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఇక్కడ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటి, కార్యదర్శి నాగరాజుగౌడ్, న్యాయవాదులు ఉమాశంకర్, వసంతం, గోవింద్, భాస్కర్, రమాకాంత్, కోడం సురేశ్, లక్ష్మణ్, జనార్ధన్, కిషన్, విష్ణు, పుష్పలత, గోవర్ధన్, అశ్విన్, తదితరులున్నారు.

తండ్రీకొడుకులకు ప్రతిభా పురస్కారాలు

వేములవాడ టౌన్, ఆగస్ట్1: ప్రముఖ సాంస్కృతిక సంఘ సేవా సంస్థ కళానిలయం ఆధ్వర్యంలో డాక్టర్ సీ నారాయణరెడ్డి 93వ జయంతి, దాశరథి 99వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్‌లో త్యాగరాజగాన సభలో వేములవాడ తండ్రీకొడుకులు బాలరాజు, రాజేశ్ ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. రాజన్న ఆలయంలో పర్యవేక్షుడిగా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన బాలరాజు, వారి కుమారుడు ప్రముఖ కవి, రచయిత రాజేశ్ ఒకే వేదికపై ఈ పురస్కారాలను ప్రముఖ జ్యోతిష్యుడు, సంఖ్యా శాస్త్రవేత్త దైవజ్ఞశర్మ చేతుల మీదుగా అందుకున్నారు. వేములవాడ ప్రముఖులు, కవులు, రచయితలు వారిని అభినందించారు.

కాళేశ్వరం జలాలను అన్నపూర్ణ ప్రాజెక్టులో ఎత్తిపోయాలి

ఇల్లంతకుంట, ఆగస్టు 1 : కాళేశ్వరం జలాలను అన్నపూర్ణ ప్రాజెక్టులో ఎత్తి పోయాలని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతగిరి గ్రామ శివారులోని అన్నపూర్ణ ప్రాజెక్టును కాళేశ్వరం జలాలతో నింపేందుకు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ చొరవ చూపాలని తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, నాయకుడు కేవీఎన్ రెడ్డి, యువజన అధ్యక్షుడు బుర్ర సూర్య, రడం ప్రవీణ్, రాములు యాదవ్, పట్టణాధ్యక్షుడు రఘు, గజగొని కిషన్, మహేశ్, ప్రకాశ్, మహేశ్, తదితరులున్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం

గాంధీ చౌక్, ఆగస్టు 1: సిరిసిల్ల అసిస్టెంట్ సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వర్తిస్తూ కరీంనగర్ యూనిట్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన వేముల లక్ష్మీప్రసాద్‌ను సిరిసిల్ల పబ్లిక్ ప్రాసిక్యూటర్లు గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కోర్టు పీపీ నర్సింగరావు, పోక్సో కోర్టు పీపీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మెజిస్ట్రేట్ కోర్టు పీపీ సందీప్, అడిషనల్ మెజిస్ట్రేట్ కోర్టు పీపీ సందీప్, సీఐ, ఎస్ఐలున్నారు.

దాడి కేసులో ఒకరికి రిమాండ్

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 1: దేవుని గుట్టకు చెందిన మాలోత్ కిషన్ పొలం పనులు చేసుకుంటుండగా పొలం సరిహద్దు విషయంలో అదే గ్రామానికి చెందిన తేజావత్ రాజు దాడి చేయగా కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. బాధితుడి భార్య శోభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపాడు.

ముస్తాబాద్‌లో విద్యార్థికి డెంగ్యూ

ముస్తాబాద్, ఆగస్టు 1 : మండల కేంద్రంలో విద్యార్థికి డెంగ్యూ జ్వరం వచ్చినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. జ్వరంతో బాధపడుతున్న రోహిత్‌ను కుటుంబ సభ్యులు పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షలో డెంగ్యూ పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో సంబంధిత ఫైలేరియా సూపర్‌వైజర్ ఫయాజ్ వైద్య సిబ్బందితో రోహిత్ ఇంటికి వెళ్లారు. దోమల నివారణపై జాగ్రత్తలు పాటించాలని వైద్య సిబ్బంది తెలిపారు. ఇక్కడ సూపర్‌వైజర్ వెంకటాచారి ఏఎన్ఎంలు ధనలక్ష్మి కొల్లూరు రేణుక, ఆశ కార్యకర్తలు మంజుల, జ్యోతి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 1: మాంస విక్రయదారులు పరిశుభ్రతను పాటించాలని కార్యదర్శి ప్రవీణ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్ఎస్ చికెన్ సెంటర్ పరిశుభ్రత పాటించట్లేదని రూ.2వేలు జరిమానా విధించారు.

దంచికొట్టిన వాన

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 1(నమస్తే తెలంగాణ): జిల్లాలో గురువారం సాయంత్రం వాన దంచి కొట్టింది. సాయంత్రం 6గంటల నుంచి 6.30 గంటల వరకు ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. కోనరావుపేట, వేములవాడ, గంభీరావుపేట, చందుర్తి మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. అయిదు రోజులుగా ముసురుపెట్టిన వాన ఒక్కసారి దంచికొట్టడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

చందుర్తి, ఆగస్టు 1: సీఎం రేవంత్ రెడ్డి మహిళా ఎమ్మెల్యేలను కించపరిచే విధంగా మాట్లాడడం తీవ్ర ఆక్షేపనీయమని, తక్షణమే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ గౌరవ మర్యాదలు పాటించాల్సిన ముఖ్యమంత్రి ఇలా దిగజారి మాట్లాడడం శోచనీయమన్నారు. ఇక్కడ మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు, బైరగొని రమేశ్, సనుగుల మాజీ సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్, మాజీ ఎంపీటీసీ మాదాసు ప్రసాద్, యువజన నాయకులు భూక్యా గబ్బర్‌సింగ్, మారుపాక సతీశ్ తదితరులున్నారు.

గ్రామాల్లో పనులను పర్యవేక్షించాలి

కలెక్టరేట్, ఆగస్టు 1 : ప్రత్యేకాధికారులు వారికి కేటాయించిన గ్రామాల్లో పర్యటించాలని, నిత్యం పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రత్యేకాధికారులు తప్పకుండ